ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్: నాగేంద్ర  సంపుటి : 01 । సంచిక : 249 । హైదరాబాద్ 13-12 - 2024  పేజీలు : 4 । వెల రూ.6/-




## జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..

న్యూ ఢిల్లీ : జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం ముద్ర వేసింది.. ఈ మేరకు గురువారం మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ భేటీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై పార్లమెంట్ ముందుకు చర్చకు రానుంది.



## రాజధానికి లైన్ క్లియర్..

### -రాజధాని నిర్మాణంలో కీలక పరిణామం..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి కీలక ముందడుగు పడింది. మనీలాలో ఏ సియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి)తో నిన్న జరిగిన సమావేశం విజయవంతమైంది. రాజధాని నిర్మాణానికి ఏకంగా రూ. 8000 వేల కోట్ల సాయాన్ని అందజేసేందుకు ఈ సంస్థ ముందుకొచ్చింది.




# పారిశ్రామికవేత్తలకు మనో ధైర్యం కల్పించండి

## కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేయండి  చంద్రబాబు

- ఉద్యోగాల కల్పన చాలా ప్రధానమైన అంశం
- వచ్చే సమావేశానికి ఒక్కో జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే వివరాలతో రావాలి
- నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలి
- రైతులను భాగస్వాములను చేయండి.
- అంతిమ లబ్దిదారులుగా వారుండేలా ప్రోత్సహించాలి
- పరిశ్రమలకు అనుమతులిచ్చే విషయంలో అసలత్వం తగదు.
- గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు భయపడ్డారు.
- ఇప్పుడు ఆ పరిస్థితి పోగొట్టి మళ్లీ అనుకూల వాతావరణం కల్పించాలి.

కలెక్టర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం వివరాలు 2లో



## డ్రాపవుట్స్ తగ్గించి.. ఎన్ రోల్ మెంట్ పెంచాలి.. నారా లోకేష్

ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని పేర్కొన్నారు. వివరాలు 2లో




236 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
93 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
2.76 శాతం నష్టపోయిన ఎన్టీపీసీ షేరు విలువ

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు నష్టాలను మూటకట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన మార్కెట్లు ఒడిదుడుకులకు గురయ్యాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 236 పాయింట్లు నష్టపోయి 81,289కి పడిపోయింది. నిఫ్టీ 93 పాయింట్లు కోల్పోయి 24,548 వద్ద స్థిరపడింది.

## మెట్రో రైలుకు గ్రీన్ సిగ్నల్!

# స్పీడందుకోనున్న నిర్మాణ పనులు

- డీపీఆర్‌లు రెడీచేసిన ఏపీ సర్కారు
- కేంద్రం అనుమతించడమే ఆలస్యం
- రెండు దశల్లో రెండు కారిడార్లుగా పనులు
- 100 శాతం నిధుల బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే
- భూ సేకరణ ఖర్చంతా రాష్ట్రం ఖాతాలో
- ?2,799 కోట్ల భారం భరిస్తామన్న ఏపీ ప్రభుత్వం
- విజయవాడ మెట్రోకు సూత్రప్రాయంగా ఆమోదం
- మొదటి, రెండు దశల పనులకు అనుమతి
- ఇప్పటికే క్షేత్రస్థాయిలో పనులకు శ్రీకారం

సంతోషం వ్యక్తం చేస్తున్న బెజవాడ జనం

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో:

బెజవాడ.. అంటే అదొక రాజకీయ వాడ. ఏపీలో రెండో ఆధ్యాత్మిక కేంద్రం. రెండు కొండల మధ్య అవతరించిన తొలి సాగునీటి ఆనకట్ట. జంటనగరాలకు వారధి ఈ బెజవాడ సొంతం. అంతే కాదు. మూడు కాలువలు.. మూడు ప్రధాన రోడ్ల నగరం. అభివృద్ధిలో ప్రభుత్వం ప్రాజెక్టులు ఊసే లేదు. వివరాలు 2లో



## పారిశ్రామికవేత్తలకు మనో ధైర్యం కల్పించండి .. కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేయండి చంద్రబాబు

ప్రతి జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనేది ప్రాతిపదికగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రెండో రోజు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆ శాఖ ప్రగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్ధకబరచకపోవడంపై సీఎం అసంత్రుప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.

రైతులను భాగస్వాములను చేయండి

జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ది పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు. దీనికి అమరావతి రాజధానికి చేపట్టిన భూ సేకరణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అదికారులు, జిల్లా కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదన్నారు. జాప్యం జరిగితే ఒక్కోసారి మనవద్ద పెట్టుబడి పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు వెళ్లిపోయే ప్రమాదముంటుంది. కొన్ని పెద్ద, పెద్ద పరిశ్రమల స్థాపన ప్రతిపాదనలకు అనుమతులు ఆరు నెలలు, సంవత్సరం ఆలస్యమైతే కొన్నిసార్లు ఆ ప్రాజెక్టే సాధ్యం కాకుండా పోయే ప్రమాదముంటుందన్నారు.

గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామివేత్తలు బయపడే పరిస్థితులు నెలకొన్న విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశ్రమ పెట్టడానికి వచ్చిన వారిని గత ప్రభుత్వంలో బెదిరించారు. వారిని ఇబ్బందుల పాలు చేశారు. కొంతమంది పరిశ్రమలు పెట్టినవారు భయపడి పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. వారు పోతూ పోతూ మేం ఇక జన్మలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ వెళ్లిన రోజులున్నాయని సీఎం చెప్పారు. ఇప్పుడిప్పుడే పరిస్థితిని గాడిలో పెడుతున్నాం. పెట్టుబడులు పెట్టడానికి ఏపీలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం. అలాంటి అనుకూల వాతావరణాన్ని పునర్నిమించేందుకు జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలన్నారు.

భూ సేకరణలో కలెక్టర్లదే కీలక పాత్ర: యువరాజ్

జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన భూ సేకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్లదే కీలకపాత్ర అని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. ప్రతి కుటుంబానికో పారిశ్రామికవేత్త అనే నినాదంతో ప్రభుత్వం ముందుకెళుతోందని, దీనిని సాధిండంలో భాగంగా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలపై సర్వే చేస్తున్నామని, అది జిల్లాల్లో సవ్యంగా జరిగేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలున్నాయని, అలాగే 34 లక్షల ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. దీనిపైన క్షేత్రస్థాయిలో సర్వే సరిగ్గా జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐటీ పార్కుల కొరకు భూములు గుర్తించండి

రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐటీ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి సంబంధించి భూములు గుర్తించడానికి కలెక్టర్లు పనిచేయాలన్నారు. విశాఖపట్నంలోని మధురవాడ, కాపులుప్పాడలో 200 ఎకరాల్లో ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నామని, దీనికి సంబంధించిన స్థలాన్ని గుర్తించాలన్నారు. అలాగే మంగళగిరిలో ఐటీ పార్కు ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల స్థలం గుర్తించాలన్నారు. కడపలోని కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే తిరుపతిలో కూడా ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ కొరకు 500 ఎకరాల స్థలం గుర్తించే అంశంపైనా ఆ జిల్లా కలెక్టరు ప్రయత్నించాలని కోరారు. అలాగే తిరుపతి నగర పరిధిలో ఐటీ పార్కు ఏర్పాటుకు 50 ఎకరాల స్థలం కావాలన్నారు. తిరుపతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

## రాజధాని నిర్మాణంలో కీలక పరిణామం..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి కీలక ముందడుగు పడింది. మనీలాలో ఏ సియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి)తో నిన్న జరిగిన సమావేశం విజయవంతమైంది. రాజధాని నిర్మాణానికి ఏకంగా రూ. 8000 వేల కోట్ల సాయాన్ని అందజేసేందుకు ఈ సంస్థ ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బ్యాంకుల ఆమోద ముద్ర వేయగానే నిధుల విడుదల ప్రక్రియ ప్రారంభం కానుంది.

అమరావతి నిర్మాణానికి రుణ సాయం ఒప్పందానికి ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి) ఆమోదముద్ర వేసింది. అమరావతి నిర్మాణానికి ఏడిబి నుండి 8000 కోట్ల సాయం చేయనుంది. మరోవైపు ఈనెల 17న వరల్డ్ బ్యాంక్ బోర్డు మీటింగ్ నిర్వహించనున్నారు. 17న జరిగే బోర్డు మీటింగ్ లో అమరావతి సాయం ఒప్పందానికి ప్రపంచ బ్యాంకు సైతం ఆమోద ముద్ర వేయనుంది. ఇప్పటికే నిర్మాణానికి రుణ సాయంపై ఒప్పందం రూపకల్పన చేశారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలో సుదీర్ఘ కసరత్తు అనంతరం ఈ ఒప్పందానికి తుది రూపుదిద్దారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రపంచ బ్యాంకు బోర్డు ఓకే అన్న అనంతరం ఒప్పంద పత్రంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధులు సంతకాలు చేయనున్నారు. అనంతరం నిధులు విడుదల ప్రక్రియ ప్రారంభం కానుంది. రుణ రూపేణ అందనున్న మొత్తం 16 వేల కోట్ల నిధులు కానుండగా అందులో ఏడిబి ద్వారా రూ. 8వేల కోట్ల సాయం అందనుంది. మొత్తం రూ. 16 వేల కోట్లలో చెరో 8 వేల కోట్ల రుణాన్ని ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివద్ధి బ్యాంకు అందజేయనుంది. నిధులు అందనున్న నేపథ్యంలో పనులకు సంబంధించి ఇప్పటికే కింది స్థాయిలో పూర్తి ప్రణాళిక సి ఆర్ డి ఏ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. వివిధ పనులకు టెండర్ల ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చింది

## 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్ విషయంలో కీలక నిర్ణయం

పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం కీలక సమావేశం జరిగింది. ఈ క్రమంలో కేంద్ర మంత్రివర్గం 'ఒక దేశం ఒక ఎన్నికల' బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇప్పుడు శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. అంతకుముందు 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు'పై కోవింద్ కమిటీ నివేదికను సెప్టెంబర్ 18న కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 2019లో 73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనే ఆలోచనను ప్రధాని మోదీ తొలిసారిగా ప్రతిపాదించారు. 2024లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దీనిపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## మెట్రో రైలుకు గ్రీన్ సిగ్నల్! స్పీడందుకోనున్న నిర్మాణ పనులు

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో:

బెజవాడ.. అంటే అదొక రాజకీయ వాడ. ఏపీలో రెండో ఆధ్యాత్మిక కేంద్రం. రెండు కొండల మధ్య అవతరించిన తొలి సాగునీటి ఆనకట్ట. జంటనగరాలకు వారధి ఈ బెజవాడ సొంతం. అంతే కాదు. మూడు కాలువలు.. మూడు ప్రధాన రోడ్ల నగరం. అభివృద్ధిలో ప్రభుత్వం ప్రాజెక్టులు ఊసే లేదు. కానీ ఏపీ రాష్ట్ర విభజన సమయంలో.. పునర్విభజన చట్టంలోబెజవాడ తెరమీదకు వచ్చింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణం హామీ లభించింది. బెంజిసర్కిల్.. రామవరప్పాడు.. ప్రాంతాల్లో రోడ్ల రద్దీకి తెరపడిందని విజయవాడ నగర ప్రజలు అంతులోని ఆనందం వ్యక్తం చేశారు. కానీ, ఈ హామీ పదేళ్లుగా ఊరింత దశలోనే జనానికి బహుదూరమైంది.

తాజాగా కూటమి ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టుల పైళ్ల బూజు దులిపింది. విశాఖ పట్నం, విజయవాడ మెట్రో రైళ్ల డీపీఆర్ తయారీలో నిమగ్నమైంది. ఇక నూతన మెట్రో పాలసీలో రాష్ట్రాల్లోని ఏ నగరంలో మెట్రో రైలు అవసరమని భావిస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండానే కేంద్రం మెట్రో ప్రాజెక్టులను నిర్మించే అవకాశం ఉంటుంది. రాష్ట్ర పునర్విభజన చట్టంలో చోటు చేసుకున్న విజయవాడ.. విశాఖ మెట్రోలను పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే. ఈ రెండు ప్రాజెక్టులను పట్టాలపై తీసుకు రావటానికి కేంద్రం సమాయత్తం అవుతోంది. ఈ ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ప్రతిపాదనలను అధికారులు రూపొందించారు. ఈ రెండు మెట్రో ప్రాజెక్టుల పూర్తి ఖర్చు రూ. 42, 362 కోట్లు కాగా.. కేవలం భూ సేకరణ కోసం ఖర్చు మాత్రమే ఏపీ ప్రభుత్వం భరించనుంది.

మెట్రో కార్పొరేషన్ రెడీ

విజయవాడ నగరం.. ఒక రకంగా మహానగరమే. కానీ ఇక్కడ భౌగోళిక పరిస్థితిని పరిశీలిస్తే.. ఈ నగరంలో మూడు ప్రధాన రోడ్లకు ఇరువైపులా నగరం విస్తరించింది. ఒకటి మహాత్మాగాంధీ రోడ్డు ( బందరు రోడ్డు) , కారల్ మార్క్స్ రోడ్డు (ఏలూరు రోడ్డు).. ఇక కోల్కతా ..చెన్నై నేషనల్ హైవే. ఇది గుంటూరు, విజయవాడ జంట నగరాలకు వారధి. ప్రధానంగా ఆసియాలోనే పెద్ద పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ కేంద్రంగా రెండు కారిడార్ల నిర్మాణం తప్పని సరి . ఈ స్థితిలో ఏ రోడ్డుల్లో తొలి మెట్రో రైలు దూసుకుపోతుంది? ఏ రోడ్లను ఖరారు చేస్తారు? అనే ప్రశ్న ప్రజలను ఉవ్విళ్ళూరిస్తుంటే.. ఇక రియలల్టరు,, గత మూడు మాసాలుగా తమ బిజినెస్ ప్లానుల్లో బిజీ బిజీగా ఉన్నారు.

తెరమీదకు రెండు కారిడార్లు

ఈ డీపీఆర్ లకు కేంద్రం అనుమతులు రాగానే తొలిదశ మెట్రో పనుల ప్రారంభానికి ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ సిద్దంగా ఉంది. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ (పీఎన్‌బీఎస్) నుంచి గన్నవరం వరకు 25.85 కిలోమీటర్లలో కారిడార్ 1 పనులు, పీఎన్ఎస్ నుంచి బందరు రోడ్డు మీదుగా పెనమలూరు వరకు 12.45 కిలోమీటర్లలో కారిడార్ 2 కలిపి మొత్తంగా 38. 40 కిలోమీటర్ల మేరకు మెట్రో పనులు ప్రారంభించాలని భావిస్తోంది. కేంద్రం నుంచి అనుమతులు రావటం తథ్యమని భావించిన ప్రభుత్వం తన కార్యాచరణలో వేగం పెంచింది. విజయవాడ, విశాఖ నగరాల్లో కార్పొరేషన్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్, తదితర శాఖలతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేస్తోంది. కారిడార్ మార్గంలో ఆయా శాఖలు తక్షణం చేయాల్సిన పనులను చర్చిస్తారు.

భూసేకరణ సమస్య కాదు

మెట్రో స్టేషన్లకు భూ సేకరణ పనుల్లోనే ప్రభుత్వానికి అసలు సమస్యలు తలెత్తే పరిస్థితి ఉంది. అది స్వల్పమే. ఎందుకంటే .. విజయవాడ, విశాఖ నగరాల్లో మెట్రో ప్రతిపాదిత ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ ఇప్పటికే జరిగింది. అటు పెనమలూరు నుంచి ఇటు గన్నవరం నుంచి విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వరకూ సెంటర్ డివైడర్ పై పిల్లర్ల నిర్మాణ పనులకు ఇబ్బందులు లేవు. ఈ స్థితిలో భూసేకరణ కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. అందుకే టెండర్లు పిలిచి పనులు అప్పగించనున్నారు.

విద్యుత్ తీగల అడ్డంకి లేదు

మెట్రో ప్రాజెక్టులు అవగానే విద్యుత్ తీగలు కనిపిస్తుంటాయి. పక్క రాష్ట్రాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో విద్యుత్ తీగలతో కూడిన ప్రాజెక్టులే ఉన్నాయి. దేశవ్యాప్తంగా కూడా విధానం కొనసాగుతోంది ఒక్క కేరళ, ఆ తర్వాత మరో రాష్ట్రం తప్ప ఇంకెక్కడా లేదు. కాగా, విద్యుత్ తీగలు లేని మెట్రోల్లో దేశంలోనే మూడోదిగా విజయవాడ మెట్రోకు ప్రాధాన్యం దక్కనుంది. ఈ మెట్రోలో థర్డ్ విధానాన్ని అనుసరించాలని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ భావిస్తోంది ఈ విధానంలో ట్రాక్ నుంచే విద్యుత్ తీసుకునే వెసులుబాటు ఉంటుంది. తీగలు ఎక్కడా కనిపించవు.

అమరావతి కారిడార్ లో 32 స్టేషన్లు

అమరావతి కారిడార్ లో 32 స్టేషన్లు ఉంటాయి. అన్ని స్టేషన్లు కలిపి 60 వరకు ఉంటాయి. కార్ కోచ్ లు నడుపుతారు. గన్నవరం వద్ద కోచ్ డిపో డిపోను ఏర్పాటు చేయనున్నారు. ఒక మెట్రో రైల్లో 400 నుంచి -450 మంది ప్రయాణించే వీలుంది. జక్కంపూడి వరకు కారిడారు%ా% అక్కడ ఆర్థిక నగరం ఏర్పాటు నేపథ్యంలో 16 కిలో మీటర్ల మేర నిర్మిస్తారు. ఇలా అన్ని చర్చించి సమీక్షించిన పెద్ద మెట్రో డీపీఆర్ ను అధికారులు సిద్ధం చేశారు.

తొలి దశలోనే బెజవాడ కష్టాలు తీరినట్టే

విజయవాడ మెట్రో ప్రాజెక్టులో తొలి దశలో రెండు కారిడార్ల పొడవు 38.40 కిలోమీటర్లు. ఒక కారిడారు పండిట్ నెహ్రూ బస్టాండు నుంచి గన్న వరం వరకు(ఏలూరు రోడ్డు వెంట), మరో కారిడార్ పెనమలూరు వరకు నిర్మిస్తారు. గన్నవరం నుంచి పీఎన్బీఎస్ వరకు కారిడార్ 26 కిలోమీటర్లు ఉంటుంది. మరో కారిడార్ పీఎన్బీఎస్ నుంచి పెనమలూరు వరకు బందరు రహదారిపై ఉంటుంది. దీని దూరం 12.5 కి.మీ ఉంది. ఒక్క స్టేషన్ నిర్మాణానికి సుమారు రూ.25 కోట్లు అవుతుందని అంచనా వేశారు. రెండో దశలో పీఎన్బీఎస్ నుంచి అమ రావతికి 27.5 కిలోమీటర్ల దూరం కారిడార్ ఉంటుంది. కృష్ణకాలువ జంక్షన్ మీదుగానే వెళ్తుంది. అమరావతి పరిధిలో దాదాపు 5 కి.మీ ఆకాశంలో, 15 కిలోమీటర్ల వరకు భూగర్భంలో నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఇలా అన్ని అనుమతులతో పనులు చకచక సాగి మెట్రో రైల్ ప్రాజెక్టు తుది దశకు చేరుకుంటే విజయవాడ నగరంలో ట్రాఫిక్ కష్టాలు తగ్గినట్టే.

## 'రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్' నినాదంతో పరిపాలన : చంద్రబాబు

వెలగపూడి : 'రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్' అనే నినాదంతో ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామని అన్నారు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు. , చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ 1 గా నిలబెడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఆరు నెలల పాలనపై ఆయన నేడు తన ఎక్స్ ఖాతాలో ఈ మేరకు ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో ఆరు నెలలు గడిచిపోయాయని గుర్తు చేశారు. నిర్బంధంలో, సంక్షోభంలో, అభద్రతలో గడిపిన ఐదేళ్ల కాలాన్ని ఒక పీడకలగా భావించి తమ అభివృద్ధి కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని చెప్పారు.

బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చేందుకు తాను, తన మంత్రివర్గ సహచరులు కృషి చేస్తున్నట్టు చెప్పారు. గాడితప్పిన వ్యవస్థల్ని ఈ ఆరు నెలల్లో సరిదిద్దినట్టు తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టామన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టామని వివరించారు.

## డ్రాపవుట్స్ తగ్గించి.. ఎన్ రోల్ మెంట్ పెంచాలి.. నారా లోకేష్

ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని పేర్కొన్నారు.

"ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలి.

ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి.

ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి.

పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం. అన్ని స్కూళ్లు, కాలేజీల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కేజీ టు పీజీ కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం.

అపార్ ఐడీ విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని మంత్రి లోకేశ్ కోరారు.

## జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..



న్యూ ఢిల్లీ : జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం ముద్ర వేసింది.. ఈ మేరకు గురువారం మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ భేటీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై పార్లమెంట్ ముందుకు చర్చకు రానుంది. దేశంలో వేరువేరుగా ఎన్నికల నిర్వహణ.. దేశ ప్రగతికి ఆటంకంగా పరిణమిస్తోందంటూ కేంద్రంలోని బీజేపీ మొదటి నుంచి వాదిస్తోంది.

కాగా, రాబోయే సాధారణ ఎన్నికలు.. జమిలిగానే జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకోసం వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. కానీ, పార్లమెంటులో రాజ్యాంగ సవరణలకు కూటమికి అవసరమైన సంఖ్యా బలం లేదు. అయినా ఈ బిల్లు ఆమోదించుకునేందుకు ముందుకెళ్లాలని మోదీ భావిస్తున్నారు. ముందుగా పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెడతారు.

కోవింద్ కమిటి సిపార్సులకు అనుగుణంగా..

జమిలి ఎన్నికలపై గతంలోనే కోవింద్ కమిటి 18,626 పేజీల ఈ నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. 2023, సెప్టెంబర్ 2 ఈ నివేదిక రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. పలువురు నిపుణుల సారధ్యంలో 191రోజుల కసరత్తు అనంతరం ఈ నివేదికను పూర్తిచేశారు. తొలి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని, తరువాతి 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ ఈ నివేదికలో సిఫారసు చేసింది.

కోవింద్ కమిటీ తన నివేదికలో ఏకకాలంలో ఓటు వేయడం దేశప్రజల ఆకాంక్షలను సాకారం చేయడంలో సహాయ పడుతుందని పేర్కొంది. ఒకేసారి ఐక్యంగా ఓటు వేయడం అనేది అభివృద్ధి ప్రక్రియను, సామాజిక ఐక్యతను ప్రోత్సహిస్తుందని.. ప్రజాస్వామ్య పునాదిని మరింత బలోపేతం చేస్తుందని తెలిపింది. ఏకకాలంలో ఓటింగ్ జరగడం వల్ల పారదర్శకత, సౌలభ్యం, ఓటరు విశ్వాసం గణనీయంగా పెరుగుతుందని కోవింద్ కమిటీ భావించింది.

ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన పరికరాలు, సిబ్బంది, భద్రతా దళాల ముందస్తు ప్రణాళికను ఈ కమిటీ సిఫారసు చేసింది. తొలిసారిగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలం వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు ఉండవచ్చని నివేదిక పేర్కొంది. హంగ్ హౌస్ లేదా అవిశ్వాస తీర్మానం జరిగితే, మిగిలిన ఐదేళ్ల కాలానికి తాజా ఎన్నికలు నిర్వహించవచ్చని కోవింద్ కమిటీ పేర్కొంది.

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీలు .పాల్గొంటున్న 26 జిల్లాల జట్లు



**నంద్యాల డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో గురువారం నంద్యాలలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.

నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్ గౌరవ అతిథులుగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని అన్నారు.డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ చదరంగం క్రీడ బాలలలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని, నిరంతర సాధన విజయాలకు కీలకమని అన్నారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఈ పోటీలలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 170 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఇందులో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సంఘం తరపున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. భవిష్యత్తులో జాతీయస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్ నంద్యాలలో నిర్వహిస్తామని ప్రకటించారు.

నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి, టోర్నమెంట్ నిర్వాహకులు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో వివిధ వయసు కేటగిరీలలో మొదటి పది స్థానాలలో నిలిచిన క్రీడాకారులకు నంద్యాల లయన్స్ క్లబ్ యువజన విభాగం సౌజన్యంతో బహుమతులు అందజేస్తున్నామన్నారు.క్రీడాకారులకు భోజన వసతి బేతంచెర్ల పాలిటెక్నిక్ కళాశాల ఓ ఎస్ డి రాజేష్ సౌజన్యంతో ఏర్పాటు చేశారని తెలిపారు.

సభానంతరం డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, డాక్టర్ మధుసూదనరావు చెస్ బోర్డు పై పావులు కలిపి చదరంగం పోటీలను లాంచనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ గోవింద జీయర్, జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి,టోర్నమెంట్ పర్యవేక్షురాలు సుజాత, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శులు రాజా చక్రవర్తి,ఇమామ్, కోశాధికారి నాగశ్రీనిష్,లయన్స్ క్లబ్ సభ్యులు రత్నకుమార్ ,సుజిత్ రాఘవ,రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన చదరంగం క్రీడాకారులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బౌద్ధాన్ని నంద్యాల జిల్లా అంతటా విస్తరిస్తాం



**:- రెడ్డిపల్లె . ఓబయ్య పిలుపు :-**

**పాములపాడు డిసెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్:-**

నంద్యాల జిల్లా, నందికొట్కూరు తాలూకా, పాములపాడు మండల కేంద్రం లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈరోజు జరిగిన కార్యక్రమం బుద్దిస్ట్ సొసైటీ జిల్లా కమిటీ, వారు అంబేద్కర్ కు పూలమాల లేసి తదుపరి. అంబేద్కర్ సర్కిల్లో కార్యక్రమాన్ని బౌద్ధన, పూర్తి స్థాయి లో విస్తరీంప చేస్తామని. రెడ్డి పల్లె ఓబయ్య పిలుపు ఇచ్చారు. తదుపరి జాతీయ బీ సీ, ల. కార్యదర్శి డాక్టర్. బత్తుల సంజీవ రాయుడు మాట్లాడుతూ, సర్వ జీవులను సమానంగా, ప్రేమించాలని.భూత దయ కలిగి ఉండాలన్నారు. బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నల్లమల్ల అబ్రహం. బుద్ది జ్ఞానీ నీ స్వీకరించారు. ఈ సందర్భంగా బుద్ధిష్ట సొసైటీ వారు, నల్లమల అబ్రహం కు, సర్టిఫికెట్ ప్రధానం చేయడమైనది. నంద్యాల జిల్లాలో అంతట, ఈ బౌద్ధాన్ని బుద్ధి సొసైటీ వారు సిద్ధాంతాలను, అమలు చేసి, ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారన్నారు. ఈ సమయంలో సర్టిఫికెట్లు ఇచ్చినందుకు, బుద్ధిష్ట సొసైటీ వారికి, ఓబయ్య. కు నల్లమల.అబ్రహాము కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముద్రగడ శ్రీనివాసరావు నాగేశ్వరరావు నాయక్ ప్రజలు, రైతులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## భూ రీ సర్వే సమస్యలు డిసెంబర్ 31 లోగా పరిష్కరించాలి..ఏడి జయరాజు.



**వెలుగోడు డిసెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్:**

గత ప్రభుత్వంలో నిర్వహించిన భూ రీ సర్వేలో రైతుల నుండి వచ్చిన సమస్యలను డిసెంబర్ 31 నాటికి అన్నింటిని పరిష్కరించాలని సర్వే మరియు భూమి రికార్డుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజు భూ రీ సర్వే అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో మండలంలోని రేగడ గూడూరు, గుంతకందాల, అబ్దుల్లాపురం ,మోత్కూరు, బోయ రేవుల, ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి స్టోన్ ప్లాంట్ కూడా చేయడం జరిగింది. అయితే గత ప్రభుత్వంలో జరిగిన భూ రీ సర్వే లో రైతులకు సరైన న్యాయం జరగలేదని ప్రభుత్వం గుర్తించి రీ సర్వే సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ రెవెన్యూ సభలను నిర్వహించారు .ఈ గ్రామ సభల్లో మండల వ్యాప్తంగా మరల రీ సర్వే కోసం 510 అర్జీలు వచ్చాయన్నారు. ఇందులో భాగంగా గురువారం నాడు ఆ శాఖ ఏడి జయరాజు మరియు ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ మండల సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూ రీ సర్వే 100% పూర్తి అయ్యేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేర్ల సంఘం అధ్యక్షులు మండల సర్వేర్ బందెల ఉపేంద్ర మండల సర్వే అధికారులు పాల్గొన్నారు.

# మిట్టకందాల గ్రామంలో నేరాల నియంత్రణ గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

పాములపాడు డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో నంద్యాల జిల్లా ఎస్పీ- అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ఆత్మకూరు డి.ఎస్.పి- ఆర్. రామంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సిఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్ఐ-కె. సురేష్ బాబు ల ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి, సమాజంలో జరిగే నేరాలు- ఘోరాలు గురించి, మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా డీఎస్పీ- ఆర్. రామాంజి నాయక్, సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు లు గ్రామస్థులతో మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవపడరాదని, భూతగదాలు, అస్థిపంపకాలు, అక్రమసంబంధాలు గొడవలకు దారితీస్తున్నాయని, ఏదేని సమస్య ఉన్న సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు.

మత్తుపదార్థాలు, గంజాయి వాడకం వల్ల అవగాహన లోపం, స్వల్పకాలిక జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత మరియు సమన్వయం కోల్పోవడం, విచక్షణ కోల్పోవడం, ప్రమాదాల ప్రమాదం పెరగడ, ప్రేరణ కోల్పోవడం, ఆందోళన, భయాందోళనలు, మరియు మతిస్థిమితం, భ్రాంతులు వంటివి కలుగుతాయన్నారు.

ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పిల్లలు సెల్ ఫోన్ వాడకం ఎక్కువైందని, తల్లిదండ్రులు కనిపెట్టుకోవాలని, ఏదైనా ఆన్లైన్ క్లాస్ ఇతర అవసరతలు, ఎవరితోనైనా మాట్లాడలన్న మీ సమక్షంలోనే పిల్లలు సెల్ ఫోన్ వాడాలని, ప్రత్యేకంగా రూంలో సెల్ ఫోన్, ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని, మంచి పద్ధతులు పిల్లలకు నేర్పించాలన్నారు.

ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్ ల వలన నష్టపోతున్నారని, వీటికి దూరంగా ప్రజలు ఉండాలన్నారు.

బాల్య వివాహాల చేయడం వలన పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇది చట్టరీరమన్నారు.

ఇటీవల కాలంలో కూలీలు ప్రయాణించే ఆటోల ఆక్సిడెంట్స్ జరిగి కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున అధిక సంఖ్యలో కూలీలు ప్రయాణించరాదని,

రోడ్డు భద్రతకు సంబంధించి పంచసూత్రాలు

ఏ. హెల్మెట్ ధరించాలి.

బి.సీట్ బెల్ట్ ధరించాలి,

సి.ఓవర్ లోడ్ ఆటోల్లో ప్రయాణించకూడదనీ,

డి.డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని,

ఈ. సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితులలో మోటార్ సైకిల్ ఇవ్వరాదని, ఇచ్చిన యెడల పెద్దలపై కేసులు నమోదు చేస్తామని, ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని,

ఆత్మహత్యలు చేసుకోని అటువైపు, ఇటువైపు







కుటుంబాలకు తీరనిలోటు కలిగించరాదని, ఏదైనా బ్రతికి సాధించాలని అన్నారు.

డయల్ 100, 112, 1930, 1972 ల యొక్క ప్రాముఖ్యత గురించి,

గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తెలియజేశారు.

# నేడు విజయవాడలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

**స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలివెళ్లిన వివిధ వర్గాల ప్రజలు**

**జెండా ఊపి బస్సులను సాగనంపిన**

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు, డిసెంబరు, 12( రిపబ్లిక్ న్యూస్):**

విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్న నేపథ్యంలో జిల్లా నుండి యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పారిశ్రామిక వేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు తదితరులు బస్సుల్లో విజయవాడకు తరలివెళ్లారు.

ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన బస్సులను గురువారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ జెండా ఊపి సాగనంపారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించనున్నారన్నారు. అక్కడ నిర్వహించనున్న కార్యక్రమానికి జిల్లా నుండి 5 ఆర్టీసీ బస్సుల్లో, 4 టెంపో వాహనాల్లో వివిధ శాఖల సిబ్బంది, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయ సంఘాల మహిళలు, వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి తగిన పాసులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. అదే




విధంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు అందరు ప్రజాప్రతినిధులకు కూడా ఆహ్వాన పత్రికలు కూడా అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమం నిమిత్తం అక్కడికి వెళ్లే వారి కోసం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బానకచర్ల దగ్గర కే.సి. కెనాల్ లో మొసలి కలకలం.





**పాములపాడు డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):-**

పాములపాడు మండలంలోని, బానకచర్ల గ్రామం దగ్గర నిప్పుల వాగుపైన కేసీ కెనాల్ లో ముసలి ఉన్నట్లు కలకలం రేగింది. ముసలినీ చూసిన రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం ఇచ్చిన వెంటనే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్- ఎం.సుజాత, ఫారెస్ట్ రెస్యూటివ్ ఆఫీసర్- సాహెబ్ పీరా, వారి సిబ్బందితో కలిసి వచ్చి, కేసీ.కెనాల్ లో ముసలి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో వివరణ ఇస్తూ, కేసి. కెనాల్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, ముసలిని పట్టుకోవడానికి సాధ్యం కాదని, నీళ్లు తగ్గిన తర్వాత మళ్లీ వచ్చి పరిశీలిస్తామని, అప్పుడు ఆ ప్రాంతంలోనే ఉన్నట్లయితే పట్టుకుంటామని తెలియజేశారు. ఎందుకైనా మంచిది కేసీ.కెనాల్ పరిసరాల రైతులు, ప్రజలు నీళ్లలోకి దిగకుండా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, రాము, భూపాల్, రవి, తదితర సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.









# స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ఆవిష్కరణ కార్యక్రమ నిమిత్తం జెండా ఊపి బస్సులను ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.

### -జిల్లా నుంచి ఆరు బస్సులలో బయలుదేరిన 300 మంది ఉద్యోగులు, రైతులు.

**నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 12, రిపబ్లిక్ న్యూస్ ::**

ఈనెల 13న విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొను నిమిత్తం గురువారం మధ్యాహ్నం జిల్లా నుంచి బయలుదేరిన బస్సులను జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ జెండా ఊపి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతికి మార్గదర్శకమైన స్వర్ణ ఆంధ్ర 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని 13న ఉదయం 10 గంటలకు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా నుంచి వివిధ శాఖలకు సంబంధించిన 300 మంది ఉద్యోగులు, ఆదర్శ రైతులు ఆరు బస్సులలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది, రైతులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం యొక్క శాశ్వతమైన అభివృద్ధికి, సుసంపన్నమైన భవిష్యత్తుకు ఈ విప్లవాత్మక స్వర్ణ ఆంధ్ర ప్రణాళిక ఒక దిశా నిర్దేశం చేస్తుందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన నవ్య ఆంధ్రప్రదేశ్ ను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అత్యంత ముఖ్యమైన లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జేసి పేర్కొన్నారు. అనంతరం బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిఆర్డియ్యే పిడి శ్రీధర్ రెడ్డి, సిపిఓ వేణుగోపాల్, కలెక్టరేట్ ఏఓ రవికుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్దే లక్ష్యం - ఎంపీడీవో దస్తగిరి

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్):-**

గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని లో ఎంపీడీవో దస్తగిరి, ఈవోపీఆర్డి రామకృష్ణ వేణి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీనరసింహలు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి హాజరయ్యారు. వారితోపాటు ఏపీవో వసుధ, పశువైద్యాధికారి అనూష, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో గ్రామ సర్పంచుల పాత్ర కీలకమన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుంటూ గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు గ్రామాల్లో పేదరిక నిర్మూలన కోసం వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో మొదటిరోజు సర్పంచుల శిక్షణా కార్యక్రమం పూర్తయింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు షబ్బీర్ అహ్మద్, వెంకట లచ్చుమ్మ,



పెద్దన్న, వెలుగు సీసీ సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై సమావేశం

**రుద్రవరం, డిసెంబర్ 12 :**

ఈనెల 14న జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై తహశీల్దార్ మల్లికార్జునరావు ఎన్నికల నిర్వహణ సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. మండలంలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా నిర్వహించాలని చెరువుల సాగునీటి సంఘాల ఎన్నికలకు అలాగే తెలుగు గంగ ప్రధాన కాలువ సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ సిబ్బందికి సూచించామని తహశీల్దార్ తెలిపారు. రుద్రవరం మండలంలో 16 చెరువులకు, 13 తెలుగు గంగ ప్రధాన కాలువ సంబంధించి మొత్తం 29 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. 16 చెరువుల కింద 16 చాక్లెట్ సంఘాలకు స్త్రీలు పురుషులు కలుపుకొని మొత్తం 2,281 మంది ఓటర్లు ఉన్నారని అలాగే కాలువ కింద 2,630 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఒక చెరువుకు ఆరు మంది సభ్యుల (టీసీలు) చొప్పున మొత్తం 16 చెరువులకు 86 మంది సభ్యులు ఎంపిక అవుతారని, చెరువు కింద ఎంపికైన ఆరుగురు సభ్యులలో ఒకరు చైర్మన్ మరొకరు వైస్ చైర్మన్ గా ఓటర్లు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. తెలుగు గంగ కాలువ కింద ఒక్కో సాగునీటి సంఘానికి 12 మంది సభ్యులు ఎన్నుకోవడం జరుగుతుందని వీరిలో ఒకరు చైర్మన్గా మరొకరు వైస్ చైర్మన్ గా ఎన్నిక అవుతారని తెలిపారు. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తహసిల్దార్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ 99వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి

డిసెంబర్ 12, న్యూస్ / జనగామ :

భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) 99 వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలనీ పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి పిలిపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ మండల కమిటీ సమావేశం ఎండీ రహ్మతుల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ సిపిఐ దాడిత పీడిత ప్రజల పక్షపాతి అని గత 99 సంవత్సరాలుగా పేద ప్రజల పక్షాన సుదీర్ఘ పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రస్తుతం దేశంలో నిరంకుశ మతోన్మాద ప్రభుత్వం 3వ సారి అధికారం లోకి వచ్చిందని కానీ ఎన్నికలప్పుడు 400 పై చిలుకు సీట్లతో అధికారాన్ని చేపట్టి భారత రాజ్యాంగాన్ని మారుస్తాం అని ప్రగల్బాలు పలికిన బీజేపీ కి ప్రజలు ఓటు తో చెంప పెట్టు పెట్టారని ప్రస్తుతం రెండు చంక కర్రలతో చంద్రబాబు, నితీష్ కుమార్ లతో దేశంలో అస్థిర ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. ప్రపంచ దేశాలు కమ్యూనిజం వైపు



మళ్లుతున్నాయని మొన్నటికి మొన్న శ్రీలంక లో కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఏర్పడిందని కరడు గట్టిన ఫాసిస్టు దేశాలలో సైతం కమ్యూనిస్టులు పుంజుకుంటున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనిస్ట్ పార్టీలు మరింత బలోపేతం అవుతాయని దానికోసం అందరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండీ యునుస్, మండల కన్వీనర్ సముద్రాల రాజు, ఆశీర్వాదం, యాదగిరి, నాగరాజు,ఎఐ ఎస్ ఎఫ్ నాయకులు పస్తం పృథ్విరాజ్, పొన్న సాయిలు, కొలిపాక రంజిత్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# రెండవ రోజు కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 2వ జిల్లా కలెక్టర్ల సదస్సులో రెండవ రోజు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు.

## మహిళల ఉజ్వల భవితకు 'కోశోరి వికాసం!.

**మహానంది, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)**

యుక్త వయసు బాలికలు, మహిళల ఉజ్వల భవితకు కిశోరి వి కాసం కార్యక్రమం ఉపయుక్తమని నంద్యాల జిల్లా ఐసిడిఎస్ పిడి లీలావతి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం ఎం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని ఆమె ప్రారభించారు.కిశోరి వికాసం పోస్టర్లను ఆవి ష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కిశోరి వికాసం పునః ప్రారం భం రాష్ట్రంలో ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుప రచడానికి ఓ మంచి అవకాశంమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛం ద, సంస్థలు, ఎన్జీవోల సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభ మైందని,11-18 ఏళ్ల బాలికలకు విద్య ఆరోగ్య భద్రత ఆర్థిక స్వావ లంబన మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ కార్యరకమంలో ఎంపిడిఓ మహబూబ్ దోలా ,ఎంఈఓ రామ సుబ్బయ్య,ఈవోఆర్డి నాగేంద్ర,ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత,డిస్టుక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారి సునీల్ కుమార్,డాక్టర్ వేణు కార్తికేయ, వెంకట్ రెడ్డిలు, ఎంపీహెచ్వో హుస్సేన్ రెడ్డి,సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

## హిజ్రాపై దాడి.. ఇద్దరిపై కేసు నమోదు

**నంద్యాల క్రైం, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**

పట్టణంలోని నడిగడ్డకు చెందిన నూర్బాషా అనే (హిజ్రా)పై దాడికి పాల్పడిన మాబాషా, అబ్దుల్లా దాడి చేయడంతో వారిపై కేసు. నమోదు చేసినట్లు ఒకటో పట్టణ ఎస్సై సురేశ్ గురువారం తెలిపారు. నడిగడ్డకు చెందిన మాబాషా స్థానిక గౌంధీచౌక్లో టీ తాగుతున్నాడ ఈ క్రమంలో నూర్బాషా అనే హిజ్రా పాత కక్షలను మనుస్సులో పెట్టుకుని మాబాషాను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన మాబాషా పక్కనే ఉన్న కత్తి తీసుకుని దాడి చేయడానికి ప్రయత్నించడంతో చేయి అడ్డం పెట్టడంతో హిజ్రా చేయికి తీవ్రగాయమైంది గాయపడిన హిజ్రాను స్థానికులు స్థానిక జీజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు నడిగడ్డకు చెందిన మాబాషా, అబ్దుల్లాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు,2 పెద్ద గొర్రెల మృతి



మహానంది,డిసెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్) కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు రెండు పెద్ద గొర్రెలు మృతి చెందిన ఘటన గురువారం గాజులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన సాకలి రామకృష్ణ గొర్రెలు మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. పాత శివాలయం వెనక పాకాలలో ఉన్న,గొర్రె పిల్లల వద్ద ఎవరూ లేని సమయంలో వీధి కుక్కలు దాడి చేసి చంపాయని, సుమారు రూ. లక్ష పైగా నష్టం వాటిలిందని వాపోయారు. తమని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. ఘటన స్థలానికి పశు వైద్యులు డాక్టర్ శివానంద్, వీఆర్వో జేజి బాబు చేరుకొని పరిశీలిస్తున్నారు.